RNI-TELTEL/2017/72695

28 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :174

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.





# కేసీఆర్‌తో కలవం

## ఖర్గేవి పచ్చి అబద్ధాలు..

- మజ్లిస్‌తో కనీసం వేదికను కూడా పంచుకోం
- కేసీఆర్ కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో ఉంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్.. జనరేషన్ పార్టీలు
- కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి
- రాష్ట్రంలో బీజేపీ సర్కారు ఏర్పడటం ఖాయం
- ధాన్యం కొనుగోలుపై కూడా కేసీఆర్ రాజకీయం
- ఖమ్మం 'రైతు గోస.. బీజేపీ భరోసా' సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజం
- బీజేపీలో చేరిన మాజీ ఐఏఎస్ రామచంద్రు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ సర్కారు ఏర్పాటు కావడం ఖాయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కేసీఆర్, ఒవైసీలతో బీజేపీ కలిసి వెళ్లే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి తీరతామని ప్రకటించారు. ఆదివారం ఖమ్మంలో 'రైతుగోస.. బీజేపీ భరోసా' పేరిట నిర్వహించిన బహిరంగ సభకు అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల తర్వాత బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతాయంటూ.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇక్కడకు వచ్చి పచ్చి అబద్ధాలు చెప్పారని అన్నారు. "ఖర్గే జీ..! కేసీఆర్ పక్కన ఒవైసీ కూర్చున్నారన్న విషయం మీకూ తెలుసు. అయినా ఎందుకు అబద్ధాలు చెబుతారు?" అని అమిత్ షా ప్రశ్నించారు. మజ్లిసతో కనీసం వేదికను కూడా పంచుకోబోమని స్పష్టం చేశారు. వాస్తవానికి కేసీఆర్‌పై ప్రేమను ఒలకబోస్తోందే కాంగ్రెస్ అని ఆరోపించారు. కేసీఆర్ దళిత, యువత, మహిళా వ్యతిరేకి అని దుయ్యబట్టారు. దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో రాములవారి కల్యాణానికి రాష్ట్ర ప్రజల తరపున ఏటా ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించాలని, కానీ.. సీఎం కేసీఆర్ ఈ సంప్రదాయానికి తిలోదకాలిచ్చారని విమర్శించారు. కేసీఆర్ కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో ఉందని, అందుకే ఆయన కారు భద్రాచలం వెళ్లినా ఆలయానికి వెళ్లదని అన్నారు. ఇకపై కేసీఆర్‌కు ఆ భయం

వివరాలు 2లో..

## నేడు నగరిలో సీఎం జగన్ సభ... విద్యాదీవెన నిధుల విడుదల



రోజా సొంత నియోజకవర్గం నగరిలో సీఎం జగన్ పర్యటన

నేడు ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నుంచి బయల్దేరనున్న సీఎం

నగరిలో సీఎంకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు

వివరాలు 2లో..

## అది డిక్లరేషన్ సభలా లేదు... ఫ్రస్ట్రేషన్ సభలా ఉంది




- ఆగస్టు 26న చేవెళ్లలో కాంగ్రెస్ ప్రజాగర్జన సభ
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటన
- కాంగ్రెస్ ఇచ్చిన 12 హామీలు గాల్లో దీపాలేనన్న కేటీఆర్
- నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచారని విమర్శలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ (ఆగస్టు 26) చేవెళ్లలో ప్రజాగర్జన సభ నిర్వహించడం, ఈ సభలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించడంపై మంత్రి కేటీఆర్ వ్యంగ్యంగా స్పందించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ కనీసం రేషన్ ఇవ్వలేకపోతోందని, ఇక్కడికొచ్చి

వివరాలు 2లో..

## సీజ్ చేసిన డ్రగ్స్‌ను నొక్కేశాడు

- మార్కెట్లో అమ్మేందుకు ఆర్నెల్లుగా ఎస్సై స్కెచ్
- ఉప్పందుకున్న టీ-న్యాబ్ పోలీసులు
- ఎస్సై రాజేందర్ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు
- రూ.80 లక్షల విలువైన 1,750 గ్రాముల మెథాకొలిన్ సీజ్



వివరాలు 2లో..

## గత ప్రభుత్వం పచ్చగడ్డిలా మేసేసింది..

## లోకేష్ అసలు మనిషేనా?



హైదరాబాద్(శుభ తెలంగాణ):రాష్ట్రంలో దళారీ వ్యవస్థ ఎక్కువ గా ఉందని విమర్శిస్తున్నారని రా ష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారు మూరి నాగేశ్వరరావు మండిప డ్డారు. కళ్లు పెద్దవి

వివరాలు 2లో..

## ఖర్గే.. నా ప్రశ్నలకు జవాబివ్వాలి

కాంగ్రెస్-బీఆర్ఎస్‌ల మధ్య దోస్తీ లేదని నిరూపించుకోవాలి: కిషన్‌రెడ్డి

ఆ రెండు పార్టీలది చిరకాల స్నేహ బంధం

బీజేపీ ప్రభను అడ్డుకోవాలని కుట్ర

కేసీఆర్ వ్యవసాయాన్ని దండగ చేశారు

ఎన్నికలున్నాయనే రుణమాఫీ : కిషన్‌రెడ్డి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎసతో దోస్తీ లేదనే విషయాన్ని నిరూపించాలనుకుంటే.. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని.. లేకుంటే తమ పార్టీకి క్షమాపణ

వివరాలు 2లో..

## కాంగ్రెస్-కామ్రేడ్ల స్నేహం!

పొత్తుకు వామపక్షాలు సుముఖం

'మధ్యవర్తి'తో సీపీఐ మంతనాలు

సీట్ల సర్దుబాటుపై స్పష్టతకు పట్టు

1-2 రోజుల్లో సీపీఐ, సీపీఎం భేటీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయ్! రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య స్నేహం చిగురిస్తోంది. అటు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, ఇటు సీపీఐ, సీపీఎం జాతీయ నాయకత్వాల చొరవతో ఎన్నికల పొత్తుకు సానుకూల వాతావరణం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఎన్నికల పొత్తుకు సంబంధించి సీపీఐ నేతల అభిప్రాయం తీసుకునేందుకు ఓ మధ్యవర్తి ఆదివారం ఆ పార్టీ నేతలను ఆహ్వానించారు. రహస్యంగా జరిగిన ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల పొత్తు ప్రతిపాదనపై కొంత సానుకూలత వ్యక్తం చేసిన వారు.. సీట్ల సర్దుబాట్ల విషయంలో సాగదీత తగదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ నిర్దిష్ట ప్రణాళికతో రావాలని.. ఒకటి, రెండు భేటీల్లో సీట్ల సర్దుబాటు విషయం తేలిపోవాలని చెప్పినట్లు తెలిసింది. తుదినిర్ణయమేదైనా.. సీపీఎం రాష్ట్ర నాయకత్వాన్ని కూడా సంప్రదించాకే ఉంటుందని వారు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. సీపీఎం సైతం కాంగ్రెస్ పార్టీ నుంచి నిర్దిష్ట ప్రతిపాదన వచ్చినప్పుడే సీట్ల సర్దుబాట్లపై చర్చలు ప్రారంభించాలని భావిస్తోంది. ఇతర పార్టీలు కలిసి వచ్చినా.. రాకున్నా సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేయాలని ఇప్పటికే నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. తొలి జాబితాగా చెరో ఐదు సీట్లతో జాబితా ప్రకటించేందుకు

వివరాలు 2లో..

# కేసీఆర్‌తో కలవం

- మొదటి పేజి తరువాయి

అవసరం లేదని, త్వరలో బీజేపీ ముఖ్యమంత్రి కమలాన్ని తీసుకువెళ్లి శ్రీరాముడి పాదాల చెంత ఉంచుతారని ప్రకటించారు. ఒవైసీ చేతిలో స్టీరింగ్ ఉన్న ప్రభుత్వం అవసరమా? కేసీఆర్‌ను ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉందా? అని ప్రశ్నించారు.

**అన్ని వర్గాలనూ మోసం చేసిన కేసీఆర్..**

సీఎం కేసీర్ తొమ్మిదేళ్లలో ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేశారని షా ఆరోపించారు. తెలంగాణ విమోచనం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని, కానీ, కేసీఆర్ ప్రభుత్వం రజాకార్ల వారసత్వ పార్టీతో అంటకాగుతూ అమరులను అవమానిస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులను, కార్యకర్తలను నిర్బంధంతో నిలువరించవచ్చని కేసీఆర్ భావిస్తున్నారని మండిపడ్డారు. ఆయన ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వంటి నేతలను అరెస్టు చేయించారని, ఈటలను అసెంబ్లీ నుంచి బయటకు పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి తెలంగాణ సీఎం కేసీఆరో, కేటీఆరో కాదని, బీజేపీ ముఖ్యమంత్రి అని తేల్చిచెప్పారు. ఇక కాంగ్రెస్ 4జీ (జనరేషన్) పార్టీ అని అమిత్ షా విమర్శించారు. బీఆర్ఎస్ 2జీ పార్టీ, మజ్లిస్ 3జీ పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ జనరేషన్ పార్టీ కూడా అధికారంలోకి రాబోదని స్పష్టం చేశారు. యూపీఏ.. ఉమ్మడి ఏపీకి రూ.2 లక్షల కోట్లు ఇస్తే, మోదీ ప్రభుత్వం ఒక్క తెలంగాణకే రూ.2 లక్షల 80 వేల కోట్లు ఇచ్చిందని చెప్పారు. యూపీయే ప్రభుత్వం రైతుల కోసం రూ.22 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, మోదీ ప్రభుత్వం లక్షా 25 వేల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.7 లక్షల కోట్ల రుణాలు ఇస్తే, మోదీ ప్రభుత్వం రూ.20 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. కేసీఆర్ ధాన్యం కొనుగోలును కూడా రాజకీయం చేస్తున్నారని, కానీ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి 9లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించిందని అన్నారు. కనీస మద్దతు ధరను 66 శాతం పెంచిందని, 33 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు, 11 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందని, 2.50 లక్షల మంది పేదలకు ఇళ్లు ఇచ్చిందని పేర్కొన్నారు.

**రైతు డిక్లరేషన్‌పై ప్రస్తావన లేకుండానే..**

రైతుగోస- బీజేపీ భరోసా సభలో రైతు సమస్యలకు పరిష్కారం చూపే దిశగా డిక్లరేషన్ ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రచారం చేయగా.. షా ప్రసంగంలో మాత్రం ఆ ప్రస్తావన కానరాలేదు. కిషన్‌రెడ్డి, సంజయ్ ప్రసంగాల్లో మాత్రం రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆక్షేపించారు.

**సభ సైడ్ లైట్స్**

**ఖమ్మం :** బీజేపీ సభ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, సూర్యాపేట తదితర జిల్లాల నుంచి ప్రజలను తరలిచేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు. ప్రసంగించేందుకు అమిత్ షా మైకు వద్దకు రాగా.. మైకులు పని చేయలేదు. మరోవైపు ఉన్న మైకు దగ్గరకి వెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన నాలుగు అడుగులు వేయగానే మైకులు పనిచేయడంతో.. తిరిగి అక్కడకు చేరుకుని ప్రసంగించారు. కిషన్‌రెడ్డి వేదికపై ఉన్న నేతల పేర్లను సంబోధిస్తూ.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బదులుగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని అన్నారు.

**అమిత్ గారు.. సేవ్ టీటీడీ**

'అమిత్‌గారు.. సేవ్ టీటీడీ' అంటూ ఖమ్మం నగరానికి చెందిన చాణక్య (10).. ప్లకార్డును ప్రదర్శిస్తూ సభకు వచ్చిన వారిని ఆకర్షించాడు. తిరుపతిలో గతంలో మాదిరిగా సౌకర్యాలు లేవని, దర్శనానికి కూడా ఇబ్బందులు తప్పడం లేదని అతడు చెప్పాడు. అమిత్‌షా ప్రసంగంలో కూడా తిరుపతి వెంకన్న స్వామి, ఖమ్మం స్తంభాద్రి లక్ష్మీ నరసింహస్వామి, భద్రాద్రి రామయ్య ఆశీస్సులున్నాయని చెప్పడం విశేషం.

**ఈటల ఫొటో ఎక్కడ..?**

సభకు సంబంధించి ఏర్పాటు చేసిన పెద్ద ఫ్లెక్సీల్లో ఈటల ఫొటో లేదని అభిమానులు అసహనం వ్యక్తం చేశారు. చిన్న ఫ్లెక్సీల్లో చిన్నపాటి ఫొటోలను మాత్రమే పెట్టారంటూ జిల్లా నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి రావాలని ఇతర జిల్లాల నుంచి వచ్చామని, రాజేందర్ లేకుంటే నాలుగు సీట్లు కూడా రావని అసహనం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్, మజ్లిస్ మధ్య దోస్తీని క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ ఎండగట్టాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. రాష్ట్ర బీజేపీ ముఖ్యనేతలకు సూచించారు. ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. "మజ్లిసతో స్నేహం చేస్తున్న బీఆర్ఎసతో మనం కలిసి వెళుతున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల్ని తిప్పికొట్టండి" అని షా అన్నారు. ఖమ్మంలో సభ అనంతరం పార్టీ ముఖ్యనేతలతో ఆయన కొద్దిసేపు సమీక్ష నిర్వహించారు.

# ఖర్గే.. నా ప్రశ్నలకు జవాబివ్వాలి

- మొదటి పేజి తరువాయి

చెప్పాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయని, ఈ రెండు పార్టీలకు మజ్లిస్ మధ్యవర్తిత్వం వహిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెసకు ఓటేస్తే బీఆర్ఎసకు వేసినట్లేనని ప్రజలకు అర్థమైందని.. ఈ విషయంలో నష్ట నివారణ చర్యల్లో భాగంగా ఖర్గే పూర్తి అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు విఫలయత్నం చేశారని విమర్శించారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, సోనియా కుటుంబం ఎంతకైనా తెగిస్తారని.. తమ ఓటును పూర్తిగా అవినీతి, అక్రమ, కుటుంబ రాజకీయాలు చేసే బీఆర్ఎసకు బదిలీ చేసి అయినా తెలంగాణలో బీజేపీని అడ్డుకోవాలనేది వారి ఆలోచన అని కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో మండిపడ్డారు.

**ఈ సందర్భంగా ఖర్గేకు 8 ప్రశ్నలు సంధించారు.**

1. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి భూమి లేదని బుకాయిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. వారి చిరకాల దోస్తీ అయిన కాంగ్రెసకు మాత్రం హైదరాబాద్ నడిబొడ్డున ఎకరం కేవలం రూ.2 లక్షల చొప్పున 10 ఎకరాల ఖరీదైన భూమిని కట్టబెట్టింది. దీని వెనక ఎలాంటి ఒప్పందం లేదని చెప్పగలరా..?
2. బీజేపీని ఓడించడానికి బీజేపీ వ్యతిరేక కూటమితో కలిసి పోరాడుతామని, సంకీర్ణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తామని కేటీఆర్ ఇటీవల అన్నారు. మీ రెండు పార్టీల అవగాహనకు ఇది ఉదాహరణ కాదా..? ఎన్నికలు పూర్తయిన మరుక్షణం.. బహిరంగంగానే దోస్తీని ప్రదర్శించాలని మీరు ఉవ్విళ్లూరడం లేదా..?
3. తెలంగాణలో కాంగ్రెస్ గుర్తు మీద గెలిచిన చాలా మంది రాజీనామా చేయకుండానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వారిపై చర్యలు తీసుకోకపోవడం మీ 2 పార్టీల మధ్య ఉన్న సత్సంబంధాలకు నిదర్శనం కాదా..?
4. రాష్ట్రపతిగా గిరిజన మహిళను ఎన్నుకునే చారిత్రక అవకాశాన్ని కాదని, బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలపడంతోపాటు.. ఆ ఎన్నికల ప్రచారాన్ని తెలంగాణలో కేసీఆర్ ముందుండి నడపడం మీ దోస్తీకి ఇది చిన్న ఉదాహరణ కాదా..?
5. శాసన మండలిలో కాంగ్రెసను పూర్తిగా బీఆర్ఎసలో విలీనం చేసినపుడు స్పందించకపోవడం మీ మధ్య దోస్తీకి పరాకాష్ఠ కాదా..? ఈ విలీనంతో మీరిద్దరూ సంతోషంగా ఉన్నారనేది నిజం కాదా..?
6. బీఆర్ఎస్, కాంగ్రెస మధ్య మజ్లిస్ సయోధ్య కుదుర్చుతోంది. మీరంతా కలిసి ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తున్నది నిజం కాదా..? బీఆర్ఎస్ మద్దతులేకుండా దీనిని వ్యతిరేకిస్తామని కాంగ్రెస్ చెప్పగలదా..?
7. లోక్ సభలో అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ అనుకూలంగా ఓటు వేయలేదా..? ఢిల్లీ ప్రభుత్వ సర్వీసుల బిల్లుపై ఆప్, కాంగ్రెస్ పార్టీలకు మద్దతుగా బీఆర్ఎస్ ఓటు వేయడం నిజం కాదా..?
8. యూపీఏ ప్రభుత్వంలో కేసీఆర్ కేంద్ర మంత్రిగా పని చేశారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర మంత్రులుగా అధికారాన్ని అనుభవించలేదా..? అప్పటి నుంచే మీ స్నేహం కొనసాగుతున్నది నిజం కాదా..?

ఈ ప్రశ్నలకు ఖర్గే సమాధానం ఇవ్వలేకపోతే.. తెలంగాణలో కాంగ్రెస-బీఆర్ఎస్ పొత్తు ఉందని మరోసారి ధ్రువీకరించినట్లే అవుతుందని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్-కామ్రేడ్ల స్నేహం!

- మొదటి పేజి తరువాయి

కసరత్తు చేస్తున్నాయి. అయితే, కాంగ్రెసతో పొత్తు ప్రతిపాదన తెరపైకి రావడంతో ఒకటి రెండు రోజుల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకత్వాలు సమావేశం కానున్నాయని.. ఆ భేటీ తర్వాతే దీనిపై మరింత స్పష్టత వస్తుందని సమాచారం.

**కేసీఆర్ ఏకపక్ష తీరు వల్లే..**

రాష్ట్రంలో కాంగ్రెస్‌తో ఎన్నికల సర్దుబాటుకు సీపీఎం చాలా ఏళ్లుగా దూరంగానే ఉంటోంది. సీపీఐ మాత్రం 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెసతో కలిసే పోటీ చేసినా.. సీట్ల సర్దుబాట్లలో సాగదీత వల్ల ఆ పొత్తులు సానుకూల ఫలితాలను ఇవ్వలేదు. మునుగోడు ఉప ఎన్నికలో వామపక్షాల ఓట్లు కీలకంగా మారడంతో సీఎం కేసీఆర్ సీపీఐ, సీపీఎంల మద్దతును సంపాదించారు. రాష్ట్రంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల మనుగడకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కీలకంగా మారడంతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎసతో సీట్ల సర్దుబాట్ల కోసం ఆ పార్టీల నాయకత్వాలు చివరి వరకూ ఓపికగా ఎదురుచూశాయి. అయితే తాము కోరిన స్థానాల్లోనూ సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించడంతో వామపక్షాలు షాక్ అయ్యాయి. వాస్తవానికి ఇండియా కూటమిలో కాంగ్రెసతో కలిసి నడుస్తున్న వామపక్షాలు.. రాష్ట్రంలో మాత్రం బీఆర్ఎసతో కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. కేసీఆర్ ఏకపక్ష నిర్ణయంతో ఉభయ వామపక్ష పార్టీలూ మళ్లీ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.

**సీట్ల సర్దుబాటు సమస్యే!**

ఉభయ వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు పొత్తుపై ఒక అవగాహనకు రావాలంటే.. సీట్ల సర్దుబాటే సవాల్‌గా మారే అవకాశం ఉందంటున్నారు. సీఎం కేసీఆర్‌తో పొత్తు చర్చలు జరిగే ముందూ.. మునుగోడు, వైరా, కొత్తగూడెం, బెల్లంపల్లి, హుస్నాబాద్ స్థానాలను సీపీఐ.. భద్రాచలం, పాలేరు, మధిర, మిర్యాలగూడ, ఇబ్రహీంపట్నం స్థానాలను సీపీఎం అడిగిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ ముందూ రెండు పార్టీలూ ఇవే స్థానాలను ప్రతిపాదిస్తే.. సర్దుబాట్ల దగ్గరే చిక్కుముడి పడే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ఎందుకంటే.. సీపీఐ అడుగుతున్న సీట్లలో మునుగోడు, కొత్తగూడెం సీట్లను 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. సీపీఎం అడుగుతున్న స్థానాల్లో భద్రాచలం, మధిర ప్రస్తుతం కాంగ్రెస్ సిటింగ్ సీట్లు. పాలేరు సీటునూ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో సీట్ల సర్దుబాటు చర్చలు కాంగ్రెస్ నాయకత్వానికి, కామ్రెడ్‌లకూ సవాలేనంటున్నారు.

**మా ప్రతిపాదనలకు అంగీకరిస్తేనే: కూనంనేని**

కాంగ్రెస్ పార్టీతో పొత్తుకు సంబంధించి మధ్యవర్తులతో చర్చించిన మాట వాస్తవమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. కాంగ్రెస్ ముందు తాము కొన్ని ప్రతిపాదనలు పెట్టామని.. వాటికి అంగీకరిస్తేనే పొత్తుపై చర్చిస్తామని ఆదివారం ఆయన ఏబీఎన్ చానల్‌తో చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు.. కాంగ్రెస్ సహా కలిసి వచ్చే పార్టీలతో పనిచేస్తామన్నారు. పొత్తులపై ఏ నిర్ణయం తీసుకున్నా సీపీఎంని సంప్రదించిన తర్వాతనే తీసుకుంటామన్నారు. కాంగ్రెసతో కలిసినా.. కలవకున్నా సీపీఎంతో మాత్రం కలిసి ఎన్నికలకు వెళ్లడం ఖాయమన్నారు.

**తొందరపడేది లేదు: తమ్మినేని**

పొత్తులపై తొందరపడాల్సిన అవసరం లేదనే నిర్ణయానికి వచ్చినట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. కాంగ్రెస్ నుంచి నిర్దిష్టమైన ప్రతిపాదన వచ్చినప్పుడే చర్చిస్తామన్నారు. పొత్తులపై ఏం చేయాలనేదానిపై సీపీఐతో కలిసే ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పొత్తు ధర్మాన్ని పాటించక పోగా బీజేపీకి దగ్గరవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ మరింత పడిపోతోందని తమ్మినేని వ్యాఖ్యానించారు. కాగా.. సెప్టెంబరు 10 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు, సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు ధరల పెరుగుదలకు, కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సీపీఎం నిర్ణయించింది.

# గత ప్రభుత్వం పచ్చగడ్డిలా మేసేసింది..
# లోకేష్ అసలు మనిషేనా?

- మొదటి పేజి తరువాయి

చేసుకుని చూస్తే నాడు – నేడు ఏం జరిగిందో అర్థం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రణాళికాబద్ధంగా రైతులకు మేలు జరిగే చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పచ్చగడ్డిలా మేసేసిందని.. గత ప్రభుత్వం కేవలం రెండు కోట్ల మెట్రిక్ టన్నుల వరకే ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. ఈ ప్రభుత్వం 32 లక్షల మంది రైతుల నుంచి 3 కోట్ల 10 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం సేకరించిందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు 58 వేల కోట్లు చెల్లించామన్నారు.

చంద్రబాబు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. లోకేష్ అసలు మనిషేనా అంటూ మండిపడ్డ మంత్రి.. కేసులు పెట్టించుకోమని చెప్పే హక్కు ఆయనకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఇది చాలా దుర్మార్గమన్నారు. కొడాలి నాని చిటికెన వేలు మీద ఈక కూడా పీకలేవు లోకేష్ అంటూ మంత్రి మండిపడ్డారు. ఇటువంటి మాటలు మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నేడు నగరిలో సీఎం జగన్ సభ...
# విద్యాదీవెన నిధుల విడుదల

ఏపీ సీఎం జగన్ నేడు (ఆగస్టు 28) చిత్తూరు జిల్లా నగరిలో పర్యటించనున్నారు. నగరిలో భారీ బహిరంగ సభకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జగనన్న విద్యాదీవెన మూడో విడత నిధులు విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా తల్లుల ఖాతాల్లోకి నిధులు బదిలీ చేయనున్నారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నుంచి బయల్దేరనున్నారు. నగరి మంత్రి రోజా సొంత నియోజకవర్గం కావడంతో సీఎం జగన్‌కు అదిరిపోయే రీతిలో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో అందరి దృష్టి సీఎం జగన్ నగరి పర్యటనపై పడింది.

# అది డిక్లరేషన్ సభలా లేదు...
# ఫ్రస్ట్రేషన్ సభలా ఉంది

- మొదటి పేజి తరువాయి

డిక్లరేషన్ ఇస్తే ఎవరైనా నమ్ముతారా? అని ప్రశ్నించారు.

"కర్ణాటకలో కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు ఓటేశారు. కానీ అక్కడి ప్రజలను నట్టేట ముంచారు. ఇక్కడ మీ 12 హామీలకు విలువ ఉందా? ఆ 12 హామీలు గాల్లో దీపాలే. చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలకు ఆ మాత్రం తెలుసు. అయినా అది డిక్లరేషన్ సభలా లేదు, ఓటమి తప్పదని తెలిసిన తర్వాత జరిగిన ఫ్రస్ట్రేషన్ సభలా ఉంది" అని ఎద్దేవా చేశారు. "స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు.... ఇప్పటికీ ఎస్టీ, ఎస్సీ, బీసీలు వెనుకబడి ఉన్నారంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ కాదా? కాంగ్రెస్ చేసిన దశాబ్దాల పాపం మరో వందేళ్లయినా వెంటాడుతూనే ఉంటుంది" అని విమర్శించారు. ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ప్రభుత్వం మాది... ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయని పార్టీ మీది అంటూ కాంగ్రెస్ పై ధ్వజమెత్తారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్ ఈ మేరకు 'ఎక్స్' లో స్పందించారు.

# సీజ్ చేసిన డ్రగ్స్‌ను నొక్కేశాడు

రాయదుర్గం/హైదరాబాద్ : తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతినబూనారు. వెయ్యిమంది మెరికెల్లాంటి పోలీసులతో తెలంగాణ నార్కోటిక్స్(టీ-న్యాబ్) వింగ్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోనూ రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతున్నామని పోలీసు ఉన్నతాధికారులు పదేపదే చెబుతుంటారు. డ్రగ్స్ మూలాలకు వెళ్లి, కింగ్‌పిన్‌లనూ అరెస్టు చేశారు. అయితే.. ఓ కేసులో డ్రగ్స్ సీజ్ అవ్వగా.. ఆ మొత్తాన్ని నొక్కేసిన ఓ ఎస్సై దర్జాగా ఆ మత్తుమందును మార్కెట్లో అమ్మేందుకు యత్నించారు. అతని ఆటను టీ-న్యాబ్ వింగ్ కట్టించడంతో.. కటకటాలపాలయ్యారు. పోలీసులు, విశ్వసనీయవర్గాల కథనం ప్రకారం.. సైబరాబాద్ సైబర్‌క్రైమ్స్ విభాగంలో ఎస్సైగా పనిచేస్తున్న రాజేందర్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓ డ్రగ్స్ కేసులో నిందితుడిని అరెస్టు చేయడానికి ముంబై వెళ్లారు. అక్కడ కొందరు నైజీరియన్లను అరెస్టు చేసి, వారి నుంచి రూ.80 లక్షల విలువైన 1,750 గ్రాముల మెథాకొలిన్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. నైజీరియన్లను కోర్టులో హాజరుపరిచే సమయంలో.. ఎస్సై రాజేందర్ డ్రగ్స్‌ను నొక్కేశారు. నగదు, సెల్‌ఫోన్లను మాత్రం సీజ్ చేసినట్లుగా పేర్కొంటూ.. వాటిని కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో తాను నొక్కేసిన డ్రగ్స్‌ను కస్టమర్లకు విక్రయించి, సొమ్ము చేసుకోవాలనుకున్నారు. కస్టమర్ల కోసం రహస్యంగా ఆరా తీశారు. ఈ విషయంపై టీ-న్యాబ్ పోలీసులకు ఉప్పందడంతో.. రాజేందర్ కదలికలపై నిఘా పెట్టారు. చివరికి తమ బృందంలోని ఓ వ్యక్తిని కస్టమర్‌లా పంపించి, బేరసారాలు చేయించారు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో, అతని ఇంట్లో డ్రగ్స్ నిల్వ ఉన్నట్లు నిర్ధారించుకుని, దాడి చేసి, అరెస్టు చేశారు. అతని నుంచి 1,750 గ్రాముల మెథాకొలిన్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. దర్యాప్తు నిమిత్తం నిందితుడిని, సీజ్ చేసిన డ్రగ్స్‌ను రాయదుర్గం పోలీసులకు అప్పగించారు. రాజేందర్‌పై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

**ఏసీబీకేసుతో.. పదోన్నతికి బ్రేకులు**

సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన రాజేందర్ 2009 బ్యాచ్ ఎస్సైగా ఎంపికయ్యారు. గతంలో రాయదుర్గం ఠాణాలో ఎస్సైగా పనిచేశారు. గచ్చిబౌలిలోని ఓ సివిల్ వివాదంలో తలదూర్చగా.. బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. రాజేందర్ రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నా రు. ఆ కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడింది. దీంతో అతణ్ని సర్వీసు నుంచి తొలగించగా.. రాజేందర్ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. మళ్లీ విధుల్లో చేరి, కొంతకాలం మాదాపూర్ అడ్మిన్ ఎస్సైగా పనిచేశారు. ఆ తర్వాత సైబరాబాద్ సైబర్‌క్రైమ్స్ విభాగానికి బదిలీ అ య్యారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న 2009 బ్యాచ్ ఎస్సైలకు ఇటీవలే ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులొచ్చినా.. ఏసీబీ కేసు, రెండేళ్ల శిక్ష, ప్రవర్తన వంటి కారణాలతో రాజేందర్‌కు ప్రమోషన్ రాలేదని తెలుస్తోంది.

# ఘనంగా మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.....

**రాబోయే భవిష్యత్ విద్యార్థులదే**

**ఎం ఎల్ ఆర్ ఐ టి విద్యాసంస్థల సెక్రటరీ మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**నిరంతర అభ్యాసం విద్యార్థికి ముఖ్యం డాక్టర్ కే.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్...**







**దుండిగల్,ఆగస్టు 26,(శుభ తెలంగాణ):** మేడ్చల్ జిల్లాలోని దుండిగల్ ప్రాంతంలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్ లో శనివారం15వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.అలాగే EPAM సిస్టమ్స్‌లో వర్క్‌ఫోర్స్ ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ శాంతికుమార్ చిలుముల మరియు ఇండియా ఆపరేషన్స్ ఆర్కాడీస్--IBI గ్రూప్ టాలెంట్ అక్విజిషన్ లీడ్ హార్దిక్ షా ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసి 1123 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు.అలాగే ఎంఎల్ఆర్ఐటి విద్యాసంస్థలోని ప్రతి బ్రాంచ్‌లోని ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులను వారి కుటుంబ సభ్యులు,స్నేహితులు, అధ్యాపకులు మరియు ఇతర కార్పొరేట్ ప్రముఖుల సమక్షంలో సత్కరించారు. అనంతరం ఎం ఎల్ ఆర్ ఐ టి విద్యాసంస్థల సెక్రటరీ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో గొప్ప ఇన్‌స్టిట్యూట్‌లలో ఒకటిగా క్యాంపస్ ను తీర్చిదిద్దామని మన ఇన్‌స్టిట్యూట్‌లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి ప్లేస్‌మెంట్‌లు కల్పించేందుకు కృషి చేస్తున్నామని. దాదాపు15,000 మంది విద్యార్థులు ఎంఎన్ సీ లలో ఉద్యోగలు పొందారని అన్నారు.అలాగే డిగ్రీ అందుకున్న ప్రతి విద్యార్థి నిరంతరం కొత్త సాంకేతిక విద్యను నేర్చుకోవాలని సూచించారు.రాబోయే భవిష్యత్ విద్యార్థులదే తక్షణ ఫలితం కోసం ఎదురుచూడకూడదని, కొత్త నైపుణ్యాలను సంపాదించుకోవడంపై దృష్టి సారించాలని ఎప్పటికప్పుడు మారుతున్న ఉద్యోగ పరిస్థితులు మార్కెట్ ట్రెండ్,సాంకేతికతలు మొదలైన వాటిని ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.అలాగే ఎంఎల్ఆర్ఐటి విద్యాసంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ తన అధ్యక్ష ప్రసంగంలో గ్రాడ్యుయేట్‌లతో ప్రమాణ స్వీకారం చేయిస్తూ,వ్యక్తి యొక్క పని జీవితంలో ప్రతి రోజు ముఖ్యమని,సుదీర్ఘ వృత్తిపరమైన ప్రయాణంలో ఉద్యోగాల మార్పిడి కంటే నిబద్ధత, కృషి, నిరంతర అభ్యాసం ముఖ్యమని అన్నారు.నేర్చుకోవడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని టీమ్ స్పిరిట్,నెట్‌వర్కింగ్,ఒకరికొకరు సపోర్టుచేయడం,విజ్ఞానం,నైపుణ్యాల అన్వయం మరియు అన్నింటికంటే ముఖ్యంగా జీవితంలో క్రమశిక్షణను కొనసాగించడం ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమం లో మర్రి లక్ష్మణ్ రెడ్డి ఎంఎల్ఆర్ఐటి విద్యాసంస్థ చైర్మన్,మర్రి రాజశేఖర్ రెడ్డి సెక్రటరీ,మర్రి అనుశ్రేయ రెడ్డి, డైరెక్టర్,మర్రి మమతారెడ్డి కోశాధికారి ,డాక్టర్ కే.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్,విద్యార్థులు,హెచ్ఓడీలు,అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రశాంత్ గౌడ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన జమ్మి దేవేందర్.



**శుభ తెలంగాణ :** కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ జన్మదిన సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ మాజీ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచ్ భర్త జమ్మి దేవేందర్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో ఉన్నత పదవులను స్వీకరించి ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని ఈ ఇంట్లో కష్టం వచ్చిన కుల మతాలకు అతీతంగా.పార్టీలకు అతీతంగా ప్రజల్లో ఉండాలని వారు సూచించారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం

- పల్లా నీది,నోరా తాటి మట్టా,ఎర్రబెల్లి ఆత్మ విమర్శ చేసుకో
- టీపీసీసీ సభ్యులు,జనగామ జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డా.లకావత్ లక్ష్మీనారాయణ నాయక్



**జనగామ/దేవరుప్పుల శుభ తెలంగాణ :** గత ఎన్నికల్లో 40 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన దయాకర్ రావు వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని నెపంతో కాంగ్రెస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు పంచి కేసులు పెడదామని బెదిరిస్తున్నారని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏమీ చేయకపోగా కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడుతున్నారని టీపీసీసీ మెంబర్,చైర్మన్ డాక్టర్ సెల్ జనగామ జిల్లా డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని దేవరుప్పుల మండలం దరావత్ తండా లో గిరిజనులతో సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఎర్రబెల్లి తండాలకు చేసింది ఏమి లేదని,కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని,దరావత్ తండా కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసినా తలొగ్గొద్దని అన్నారు.గిరిజన,బీసీ బిడ్డలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని మీ కుటిల బుద్ధిని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తిప్పికొడతారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 2 లక్షల రుణమాఫీ,500 లకే గ్యాస్ సిలిండర్,ఇల్లు నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో పాటు యువతకు ప్రతి ఏటా నవంబర్, డిసెంబర్ లో ఉద్యోగ క్యాలెండర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.

**పల్లా నీది నోరా.. తాటి మట్టా.......**

ఎమ్మెల్సీ స్థానంలో ఉన్న పల్లా ఎం మాట్లాడుతున్నాడో ఆయనది నాలుకా తాటిమట్టా అని విమర్శించారు.ప్రతిపక్ష ఎమ్మెల్యే లను కుక్కలతో పోల్చడం ఏంటని,దయాకర్ రావు నువ్ కూడా టీడీపీ నుండి వచ్చిన ఎమ్మెల్యే వే కదా నువ్వు కూడా ఆత్మ విమర్శ చేసుకోవాలని,పైగా కేసీఆర్ చెప్పినట్లు పల్లా మాట్లాడటం కేసీఆర్ రాచరికపు పాలనకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు.అనంతరం మంత్రి ఎర్రబెల్లి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ధరావత్ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్,కిరణ్ నాయక్,దేవా,కిషన్,భీఖ్యా,మంగ్య నాయక్, లక్ష్మణ్,ఆంగోతు రమేష్,భూక్య యదన్న, బూడిది సూరయ్య,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మనమెంత మందిమో...మనకంత వాటా**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గిరిజనులను ఉద్దేశించి మాట్లాడిన మాటల్లో మనమెంతో మనకంత వాటా కావాలనే ఉద్దేశ్యంతో,ఆదివాసీల జనాభా ప్రాతిపదికన వారికి కూడా రిజర్వేషన్ అందిస్తామని అన్నారన్నారు.బారాస ప్రభుత్వం గిరిజనులను ఉద్యోగాలు,సంక్షేమ పథకాలకు దూరం చేస్తుందని పింఛన్లు ఇస్తామని మభ్యపెట్టి మరో 5 సంవత్సరాలు అన్ని సంక్షేమ పథకాలు దూరం పెట్టి ప్రజలకు అందకుండా చేస్తారని ఈ కపట మాటలకు లొంగొద్దని,అన్ని తండాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని తీర్మానం చేయాలని కోరారు.

# మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త

- బాధిత కుటుంబాన్ని ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ ఇంచార్జ్ రామచంద్రనాయక్



**నర్సింహుల పేట శుభ తెలంగాణ :**రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త దేశపాక ఉప్పలయ్య మృతి. విషయం తెలుసుకున్న డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రామచంద్రనాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకాల రమేష్, కాంగ్రెస్ పార్టీ రామన్నగూడెం గ్రామ అధ్యక్షుడు మహిబ్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న, మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్, దేశపాక ఆంజనేయులు, దారెల్లి రమేష్, ఏర్పుల శంకర్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ జన్మదిన వేడుక.





- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి.
- గజమాలతో ఊరేగింపుగా వచ్చిన అభిమానులు.
- సీనియర్ నాయకులు.కార్యకర్తల మధ్య జన్మదిన జరుపుకున్న ప్రశాంత్ గౌడ్.
- శుభాకాంక్షలు తెలిపినవారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన ప్రశాంత్ గౌడ్.

**కొంపల్లి శుభ తెలంగాణ :**

కొంపల్లి మున్సిపాలిటీ లో ప్రజల మధ్య ఉంటూ నిరుపేద ప్రజలకు బాసటగా నిలిచి బడుగు.బలహీన వర్గాల ప్రజల కుటుంబాల్లో పెద్ద కొడుకుగా ఉంటూ వారి కష్ట-సుఖాలలో ముందు ఉండి ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు మరియు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ 36 వ జన్మదినం సందర్భంగా తన నివాసం వద్ద వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకకు టి.పి.సి.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తో పాటు తన మిత్రబృందం మరియు శివంపేట్ మండల జెడ్పిటిసి పబ్బ మహేష్ గౌడ్.మిత్రబృందం పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో గౌరవపదంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మధ్యన ఉంటున్న బైరి ప్రశాంత్ గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో ప్రజల మధ్యన జరుపుకోవాలని దానికి గాను ఆ భగవంతుడు చల్లని దీవెనలు ఉండాలని 35 వ సంవత్సరం పూర్తి చేసుకొని 36 వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న ప్రశాంత్ గౌడ్ 100 సంవత్సరాలు ప్రజల మన్ననలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకొని ఉన్నత పదవులను పొందాలని వారు దీవించారు.ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొని భోజనాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అభిమానులు గజమాలతో ర్యాలీగా వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు.పెద్దలు మాజీ పి.ఏ.సి.ఎస్.చెర్మన్ ఎత్తి రాజారావు. శివకుమార్.ఇబ్రహీం.కొంపల్లి మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు మాధవి-గోపాల్ రెడ్డి.సీనియర్ నాయకులు అపర్ణ గోపాల్ రెడ్డి.జయభేరి గోపాల్ రెడ్డి.శ్రీనివాస్ గౌడ్.దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ రెడ్డి.శ్రీనివాస్ రెడ్డి.శ్రీనివాస్ గౌడ్.వేణు యాదవ్.చంద్రశేఖర్ సాగర్.వెంకటేష్ సాగర్.జీడిమెట్ల రాజు.కోశాధికారి ఎర్రోళ్ల కృష్ణ.ఉపేందర్ రెడ్డి.ప్రశాంత్ గౌడ్ అభిమానులు.పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చౌదరిగూడ గ్రామ పరిధిలో పలు కార్యక్రమాలకు హాజరైన మంత్రి

- ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి
- డాక్టర్స్ కాలనీ లో పోచమ్మ ,ఎల్లమ్మ తల్లుల విగ్రహాల ప్రతిష్ఠాపన
- అండర్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల పనుల శంకుస్థాన
- విజయపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన మంత్రి



**శుభ తెలంగాణ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలము చౌదరిగూడ గ్రామ పరిధిలో డాక్టర్స్ కాలనీ లో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి అమ్మవారి దేవాలయాలకు సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ ఆహ్వాన పిలుపు మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు చామకుర మల్లా రెడ్డి విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేసి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం ఆలయాలకు వెళ్ళే రోడ్లను పరిశీలించి వాటికి సుమారు 20 లక్షల మంత్రి మల్లా రెడ్డి స్వంత డబ్బులతో వేయిస్తా అని అన్నారు. ఆ మాట అనగానే కాలనీ వాసులు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్త పరిచారు. వెంటనే మేడ్చల్ జిల్లా ఇంఛార్జి డా.భద్రా రెడ్డి స్పందించి కాంట్రాక్టర్ నీ పిలిపించి రోడ్లను కొలవడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ నాగులపల్లి రమేష్ , సెక్రటరీ పన్నాల కొండల్ రెడ్డి గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి ఉప సర్పంచ్ కుర్ర మహేందర్ గౌడ్,వార్డ్ సభ్యులు బైరు లక్ష్మణ్ గౌడ్, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, రవీందర్,అశోక్,రవి, నాయకులు దామోదర్ రెడ్డి, బైరు విఘ్నేష్ గౌడ్, రాము, మహిళలు రాజ్య లక్ష్మి,అమృత తదితరులు పాల్గొన్నారు.

లిఅండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లు చౌదరిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో చౌదరిగూడ గ్రామం లో మరియు శశి మాధవ కాలనీ లో గ్రామ పంచాయితీ నిధుల నుండి సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ మరియు పాలకవర్గం సభ్యుల అందరి సహాయ సహాకారలతో సుమారు 20లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లకు సర్పంచ్ బైరు రమదేవి రాములు గౌడ్ కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కుర్ర మహేందర్ గౌడ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శశి కుమార్,ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,వార్డ్ సభ్యులు మంద స్వామీ దాస్,బైరు లక్ష్మణ్ గౌడ్,మంచాల సుధాకర్,బండ్లగూడ వాని నాగేష్, బోజీ రెడ్డి,సంయుక్త శేకర్ రెడ్డి, నాయకులు నర్సింగ్ రావు, దావిద్, బైరు విఘ్నేష్ గౌడ్, రాము,అమృత తదితరులు పాల్గొన్నారు.

లివిజయపురి కాలనీ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభం చౌదరిగూడ గ్రామ పంచాయతీ అవరనలో విజయపురి కాలనీ లో కమ్యూనిటీ హాల్ గురించి కాలనీ వాసులు సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ దృష్టికి తీసుకురావడంతో వారు మేడ్చల్ జిల్లా బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రివర్యులు చామకుర మల్లా రెడ్డితో మాట్లాడి ఈ కాలనీ వాసులకు 10 లక్షలు మంత్రి నిధుల నుండి మంత్రి మల్లా రెడ్డి మంజూరు చేశారు.ఈరోజు మంత్రివర్యులు చామకుర మల్లారెడ్డి విచ్చేసి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.కాలనీ వాసులకు ఇవి సరిపడవు అని మంత్రి మల్లా రెడ్డి స్వయంగా వారు మాట్లాడుతూ కమిటీ హాల్ మొత్తం నిమిత్తం ఖర్చు నేనే కట్టిస్తాను అని మంత్రి మల్లారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ మేడ్చల్ జిల్లా ఇంఛార్జి భద్రా రెడ్డి,ఘట్కేసర్ మండల మహిళా అధ్యక్షులు మంగా గారు, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్,ఎంపీటీసీలు రామారావు భాస్కర్ రెడ్డి,వార్డ్ సభ్యులు మంద స్వామీ దాస్,బైరు లక్ష్మణ్ గౌడ్, మంచాల సుధాకర్,కో ఆప్షన్ సభ్యులు అలువల వెంకటేష్, నాయకులు పాలడుగు సందీప్ రెడ్డి, బైరు విఘ్నేష్ గౌడ్, కాలనీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, కో కాలనీ వాసులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం129 డివిజన్ కృష్ణ నగర్, సోనియా గాంధీ నగర్ మరియు గాజులరామారం125 డివిజన్ దేవేందర్ నగర్ వాసులు కేంద్ర రాష్ట్ర వైఫల్యాల పై నిరంతరం పోరాటం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై షేక్ అస్లాం,ఎండి అకిల్,అఫ్సర్ భాయ్, సమీర్, ప్రసన్న కుమార్ ఫరీద్, ఎండి అలీమ్, ఎండి మోసీన్, ఎండి అఫ్ఫాక్ మిత్రుబృందంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి ఆద్వర్యంలో బారి ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో హన్మంత్ రెడ్డి మట్లడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ పథకం కింద ఎస్సి, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడం కాయం అని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి,గాజుల రామార%శీ% డివిజన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ, ఎండీ లాయక్, అజయ్, షేక్ అన్వార్ హుస్సేన్, సురారం 129 డివిజన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ హనీఫ్ ఉద్దీన్, సంతోష్ ముదిరాజ్, బాబన్, నిఖిల్ రెడ్డి, సజ్జు ఖాన్ , సిరాజ్, సంపంగి వెంకటేష్, సునీల్, అబ్బు, వసంత్ కుమార్, షఫీ, రహీమ్, ఖలీమ్, సురేందర్ రెడ్డి, జగన్,అబ్బాస్ మరియు మహిళా నాయకులు రెహానా బేగం, హసీనా, గోసియా, సుల్తానా, ఎన్ ఎస్ యు ఐ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న పంజాల రామాంజనేయులు గౌడ్



**వలిగొండ శుభ తెలంగాణ :**(యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని సంగెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బ నరసింహ అనారోగ్యంతో మరణించారు.వారి అంత్యక్రియలకు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ సహకారంతో వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ కో కన్వీనర్ బద్దం సంజీవ రెడ్డి చేతుల మీదుగా 10,000 ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బతి వెంకటేశం వార్డు మెంబర్లు భీమనమోని సురేష్, పగిళ్ల సుధాకర్, బొడ్డు కవిత కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పగిళ్ళ బజారు, బోయిని యాదయ్య, మాజీ వార్డు మెంబర్ కొమిరె యాదయ్య, వరికుప్పల నరసింహ, పొట్ట రాజయ్య, తాడూరి శంకరయ్య, బోయిని,చంద్రయ్య భీమనమోని కుమార్, చిలుకల వెంకటేష్, జంగయ్య, కాసుల కిషన్, భీమనమోని శ్రీశైలం, సంగెం యాదయ్య, ఎండి దస్తగిరి,పొట్ట సురేష్, పొట్ట అశోకు, తోట దేవయ్య పొట్ట బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన జెడ్పిటిసి సంగీత

- కమలం పార్టీకి తీర్థం పుచ్చుకున్న సంగీత



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం స్థానిక జెడ్పిటిసి సంగీత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు. ఖమ్మం జిల్లా బహిరంగ సభలో కమలం పార్టీలోకి చేరుతున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..
రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి భాజపా పార్టీ చేస్తున్న కార్యక్రమాలలో అందరినీ కలుపుకొని పోతూ నిజాయితీగా ,చిత్తశుద్ధితో,పార్టీ సిద్దాంతాలకు, రాష్ట్రంలో గత ప్రభుత్వాలు గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయని, ఇప్పటికీ గిరిజనులను సంక్షేమ పథకాల పేరుతో మభ్యపెడుతూనే ఉన్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ-ఎమ్మెల్యే

- రమావత్ రవీంద్ర కుమార్
- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు




**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద శ్రీ శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమావత్ రవీంద్ర కుమార్ దేవరకొండ శాసనసభ్యులు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ కృషిని,పోషించిన చారిత్రక పాత్ర స్మరించుకోవాలి. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడారు సర్వాయి పాపన్న ఆశయలను నెరవేర్చాలి. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ దాత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర గౌడ కార్పోరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల జెఏసి ఛైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,యం.పి.టి.సి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, అండేకార్ అశోక్, చాంద్ పాషా, దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్, మల్లోజు జగన్, బాదేపల్లి పులిరాజు గౌడ్,గౌడ సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, కన్వీనర్ పెద్ద జంగయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి పెద్ద మల్లేష్ గౌడ్,పందుల యాదయ్య గౌడ్,గండు శ్రీను గౌడ్,గౌని రవి గౌడ్,అనంతుల చిన్న మల్లేష్ గౌడ్,అలువాల వెంకటయ్య గౌడ్,జెల్లా నర్సింహ్మా గౌడ్,సిమర్ల శ్రీను యాదవ్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో 'వైభవ్ రెస్టారెంట్'ని ప్రారంభించిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'వైభవ్ రెస్టారెంట్'ని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఓపెరటివే సొసైటీ ఛైర్మన్ మన్నే రాజు, మాజీ కౌన్సిలర్ బోబ్బా రంగా రావు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్రా అశోక్, సీనియర్ నాయకులూ వారాల వినోద్, మక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

**బీజేపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్**




**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యేప్రవాస్ యోజనలో భాగంగా చింతపల్లి మండల కార్యవర్గ సమావేశం స్థానిక మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శివార్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక మాజీ మంత్రివర్యులు ప్రస్తుత హౌరా బాద్ ఎమ్మెల్యే ప్రభు చౌహాన్ గారు విచ్చేసి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు మరియు దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, దేవరకొండ కంటెస్టెంట్ క్యాండిడేట్ కళ్యాణ్ నాయక్, మాట్లాడుతూ మండలంలో ప్రతి బూతులో కార్యకర్తలు బూత్ కమిటీలతో పటిష్టపరచుకొని ప్రతి బూతులో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలి . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి కుర్మపల్లి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు బొడ్డు మహేష్ గౌడ్,కట్ట సైదులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొపిడి అనిల్ రెడ్డి, సముద్రాల నగేశ్, దేవరకొండ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ జల్దా భాస్కర్, సందుపట్లా రాజేష్ సాగర్, గొట్టే పర్వతాలు, గొడ్డేటి మదు, బొడ్డు ఆంజనేయులు, గాదరీ జంగయ్య, నాగిల్ల సైదులు, మసని సైదులు,వనం శేషు, ఏర్పుల యాదగిరి, వడ్లకొండ వెంకటేష్ మరియు చింతపల్లి మండల సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల పదాదికరులు, శక్తి కేంద్ర ఇంచార్జి లు, బూత్ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లు, కార్యకర్త మిత్రులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- మనసున్న మహారాజు గా పేరు ఉన్న ఏజేఆర్
- నిరుపేద కుటుంబాలకు సహాయం చేస్తున్న ఏజిఆర్ ఫౌండేషన్



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన చింతల బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మరణ వార్త విషయం తెలుసుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యులను వారి వద్దకు పంపించి వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా సభకు.. డోర్నకల్ నుండి భారీగా తరలింపు

- ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో భారీగా భాజపా కార్యకర్తల తరలింపు
- కార్లు,ఆటోల ద్వారా కార్యకర్తల తరలింపు
- తెలంగాణలో కాషాయా జెండా ఎగరవేయడం ఖాయం
- డోర్నకల్ నియోజకవర్గ నాయకులు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** తెలంగాణలో ఎన్నికల సమర భేరి మోగించేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సన్నద్ధమైంది. ఆదివారం బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలలో కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 50 బస్సులు నుండి భారీగా కార్యకర్తలను తరలింపు చేశారు. నర్సింహులపేట, దంతాలపల్లి, చిన్నగూడూర్, కురవి, మరిపెడ, సిరోలు, డోర్నకల్ మండలాల నుండి కమలం జెండా రెపరెపలాడింది. డోర్నకల్ నియోజకవర్గ నాయకులు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 25 కార్లు, 35 ఆటోల ద్వారా కార్యకర్తలను తరలించినట్లు ఆయన తెలిపారు. సుమారుగా 2000 మంది కార్యకర్తలను డోర్నకల్ నియోజకవర్గము నుండి భారీగా కార్యకర్తలను తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అమిత్ షా ఆదివారం ఖమ్మం జిల్లాలో పాల్గొనే బహిరంగ సభకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. రైతులకు భరోసా ఇచ్చేలా అమిత్ షా సభ ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో, డోర్నకల్ బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల కోసం అమలు చేయనున్న పథకాలను అమిత్ షా ప్రకటిస్తారని పేర్కొన్నారు. అమిత్ షా పాల్గొనే బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు వచ్చే అవకాశం ఉన్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణలో అమిత్ షా ప్రచారం పార్టీకి కొత్త ఊపును తేగలదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉన్నట్లు ఆయన తెలిపారు. కెసిఆర్ సర్కార్‌పై ఉద్యోగులు, విద్యార్థులు, రైతులతోసహా అన్ని వర్గాలు ఆగ్రహంతో ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, తమ కలలు నెరవేరేది డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమని, తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కొనతం పెంటయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దండేటికార్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన దండేటికార్ ప్రసాద్ గారి జన్మదిన వేడుకలు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు గౌరవ దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు ప్రసాద్ గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజులలో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో తమ జీవితాన్ని కొనసాగించాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి , నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,కుర్మేడు గ్రామ సర్పంచ్ రాచకొండ రుద్రమదేవి ,నరేంద్ర ప్రసాద్ ,కుర్మేడు గ్రామ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ ,వింజమూరు గ్రామ సర్పంచ్ దండేటికార్ లలిత భాయ్ మోహన్, బీసీ సంఘం చింతపల్లి మండల అధ్యక్షులు అండేకర్ అశోక్, మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పులిరాజ్ గౌడ్, వాంకుడోత్ చందర్ నాయక్, టిఆర్ఎస్ చింతపల్లి యువసేన నాయకులు సీమర్ల శ్రీను యాదవ్ ,గడ్డం శేఖర్, యం మల్లెపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య, బిఆర్ఎస్వి చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటే మురళి ,మల్లోజు జగన్, జెల్లా నరసింహా గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ తులసి మహిళా మండల సమాఖ్య-వార్షిక మహాసభ

- పెద్దవంగర మండలంలో 7వ వార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండల కేంద్రంలో శ్రీ తులసి మహిళా మండల సమాఖ్య 7వ వార్షిక మహాసభ సాయి గార్డెన్ లో జరిగింది. ఈ వార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేసి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు,మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని,మహిళలు నిర్ణయాధికారం దిశగా అడుగులు వేయాలని మరింత చైతన్యవంతులుగా ఆర్థికంగా సామజికంగా ఎదగాలని,భవిష్యత్తులో మహిళలు గొప్ప పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలన్నారు. పొదుపు సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి వెంకట్,పి యం రవీందర్ రావు,డి పి యం శ్రీనివాస్, ఏపీఎంఓ నరేందర్, శ్రీ తులసి మండల అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి భద్రమ్మ, కోశాధికారి దుర్సొజు స్వాతి,పెద్దవంగర మండల ఎం పి పి ఈదురు రాజేశ్వరి, పెద్దవంగర సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మిరామచంద్రయ్య శర్మ,మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, పంజా కల్పన,వివిధ గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్, యం పి టీ సి లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# బాటసింగారం గురుకుల పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు కావలెను.



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** శనివారం ప్రిన్సిపల్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఎల్బీనగర్ పాఠశాల, కళాశాల(బాటసింగారం) లో భౌతిక శాస్త్రం బోధించుటకు ఆసక్తి, అర్హత గల ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు కావలెను. ఈ క్రింద నెంబర్ ను 6304999285 సంప్రదించగలరు.

# అమ్మవారు ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి...

**టిపిసిసి ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి...**



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, 23వ వార్డు లక్ష్మారెడ్డి పాలెం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. బోనాల జాతరకు ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్రెడ్డి రంగారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు చల్లూరు మురళీధర్ రెడ్డి, పసుల రాజేందర్, పండుగుల జయశ్రీ రాజు, నాయకులు, లక్ష్మారెడ్డి యాదయ్య నర్సింహా, దేసారం మధు, సంజీవ, గిరి, శ్రీకాంత్,రాజు, అప్పన్న, శేఖర్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ వేడుకలో పాల్గొన్నపంజాల రామాంజనేయులు గౌడ్

- అన్ని కార్యక్రమాలకు ప్రజలకు అందుబాటులో ఉంటున్న పంజాల రామాంజనేయులు గౌడ్
- నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న ఆపద్బాంధవుడు




**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పుర్ గ్రామంలో ఆదివారం రోజున బోనాల పండుగ మరియు కంటమహేశ్వరా స్వామి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ బోనాల పండుగకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి ఆంజనేయులు గౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి,గుండ్లపల్లి కృష్ణ గౌడ్, బొమ్మరపు రామకృష్ణ, కోట మధు, కొంపల్లి శేఖర్ గౌడ్, ఓరుగంటి బాలకృష్ణ గౌడ్, బొమ్మరపు బాలరాజు, ఓరుగంటి మల్లేష్, గుల్లని జంగయ్య, ఓరుగంటి కృష్ణ గౌడ్, షేక్ కరీం, ఓరుగంటి యోగేందర్ గౌడ్, కొంపల్లి ప్రసాద్ గౌడ్,చంద్రగాని సత్తయ్య గౌడ్,షేక్ సమీర్, ఓరుగంటి రామాంజనేయులు గౌడ్, బొమ్మరపు వెంకటేష్, షేక్ రహీం, ఓరుగంటి చరణ్ గౌడ్, ఓరుగంటి భాను గౌడ్, ఓరుగంటి చంద్రయ్య గౌడ్, బింగి మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గానికి సంబంధం లేకుండా ప్రారంభోత్సవాలు

- బీసీ బందు అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలి
- తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధు మోహన్



**శుభ తెలంగాణ :**తుక్కుగూడ మున్సిపల్ పాలకవర్గానికి సంబంధం లేకుండా ప్రారంభోత్సవాలు చేస్తున్నారని తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధు మోహన్ అన్నారు. ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మధుమోహన్ మాట్లాడుతూ రావిరాల గ్రామంలో అభివృద్ధి పనులపై గత రెండు నెలల నుండి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయాలని మంత్రిని కోరడం జరిగింది కానీ ఇప్పటి వరకు స్పందించని మంత్రి శనివారం నాడు రావిరాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి శంకుస్థాపన చేశారు.తుక్కుగూడ మున్సిపల్ పాలకవర్గానికి సంబంధం లేకుండా మంత్రి కమిషనర్ కుమ్మక్కై తేదీని నిర్ణయించుకొని వారే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన ఎలా చేస్తారని చైర్మన్ ప్రశ్నించారు. మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చైర్మన్ కౌన్సిలర్ నిర్ణయించుకున్న తర్వాత మంత్రి వచ్చి శంకుస్థాపనలు చేయాలని అలా కాకుండా నేరుగా మంత్రి కమిషనర్ వచ్చి శంకుస్థాపనలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు.మున్సిపల్ కౌన్సిలర్లకు చైర్మన్ కు శుక్రవారం సాయంత్రం సమాచారం అందించారు. మూడు రోజుల ముందుగా సమాచారం అందించాలని అలాకాకుండా వారు ఇష్టానుసారంగా నిర్ణయించి అప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారని చైర్మన్ అన్నారు.
అభివృద్ధి చేయడం సంతోషం కానీ మున్సిపల్ పాలకవర్గాన్ని లెక్కచేయకుండా పాలకవర్గాన్ని గౌరవించకుండా ఇష్టానుసారంగా చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం మున్సిపల్ పాలకవర్గానికి సంబంధం లేకుండా పూర్తిగా ప్రభుత్వమే అభివృద్ధి చేస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. పూర్తిగా హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి జరుగుతుందని చెప్పడం మంచిగానే ఉంది కానీ తుక్కుగూడ మున్సిపల్ నిధులు ఏం చేశారని మంత్రి లెక్కలు చెప్పాలని చైర్మన్ అన్నారు. మున్సిపల్ నిధులతోనే వార్డులో వారీగా ప్రణాళిక బద్ధంగా పాలక వర్గం తీర్మానం చేసిన ప్రకారం అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేయాలన్నారు. మంత్రి అభివృద్ధి కోసం నిధులు తేవడం సంతోషం అట్టి అభివృద్ధి పనుల్లో మున్సిపల్ పాలకవర్గాన్ని కూడా భాగస్వామ్యం చేయాలి కానీ మంత్రి పూర్తిగా టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లాగా నిర్వహించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. అభివృద్ధికి సహకరిస్తాం. కానీ పూర్తిగా ప్రభుత్వమే అభివృద్ధి చేస్తుందని ప్రచారం చేయడం తప్పన్నారు. మున్సిపల్ నిధులతోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అలా కాకుండా మంత్రి సొంత నిధులతో అభివృద్ధి చేసినట్టు ప్రచారం చేసుకోవడం ఏంటి అని ప్రశ్నించారు. బీసీ బందు పేర్లను చైర్మన్ నిర్ణయిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీసీ బందు మంత్రి క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి ఇష్టమైన పేర్లను నిర్ణయించడం నిజం కాదా.. అని ఆయన ప్రశ్నించారు.అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బిజెపిని పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బరాబర్ అభివృద్ధి చేయాలి అది మంత్రి బాధ్యత నిధులు తీసుకొచ్చి చేయాలి కానీ మున్సిపల్ నిధులతో చేస్తూ ప్రభుత్వ నిధులు అని చెప్పడం తప్పుడు ప్రచారం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ బాకీ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు లేక కప్పలకు పెళ్లి



**యర్రగొండపాలెం ఇంఛార్జి శుభ తెలంగాణ :**వర్షాలు కురవాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ.. త్రిపురాంతకం మండలపరిధిలోని రామసముద్రం గ్రామంలో రైతన్నలు కప్పతల్లి ఆట అడారు. ముందుగా రైతులు కప్పలను పేడలో ఉంచి డబ్బు చప్పులతో ఇంటింటికి తిరుగుతూ కప్పలకు నీటితో అభిషేకిస్తున్నారు. వరుణ దేవుడు కరుణించి వర్షం కురిపిస్తే పాడిపంటలు పిల్లాపాపలు సంతోషంగా ఉంటారని కరుణించువరుణ దేవా అంటూ వరుణ దేవుని పాటలు ఆలపిస్తూ వేడుకున్నారు. అనంతరం కప్పలకు వివాహం చేసి వదిలేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మృగశిర కార్తె ప్రవేశించి రెండు నెలలైనా, ఈపాటికే వర్షాలు కురిసి, వ్యవసాయ పనులు ప్రారంభం కావలసి ఉన్నా, ఇంకా ఎండ వేడిమి భరించలేకపోతున్నామని, త్వరగా వర్షాలు కురవాలని వరుణ దేవుని ప్రార్థిస్తూ..కప్పలకు పెళ్లి చేశామని తెలిపారు.
పూర్వకాలంలో రైతులు వర్షాలు సకాలంలో పడకపోతే కప్పతల్లి ఆట ఆడుతూ.. వరుణ దేవుని ప్రార్థించేవారు.. అయితే మేము కూడా ఇప్పుడు వానదేవుడికి వర్షాలు సమృద్ధిగా పడాలని కోరుతూ.. రామాసముద్రం లో కప్పతల్లి ఆట ఆడామని రైతన్నలు చెబుతున్నారు. సరైన సమయంలో వర్షాలు పడి తామంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో తులతూగాలని వర్ణ దేవున్ని వేడుకున్నారు. వర్షాలు పడకపోతే తమ పూర్వీకులు ఆలంబించిన, పాటించిన సాంప్రదాయాలు, కప్పతల్లి ఆటలు ఆడడం సంతోషంగా ఉందని రైతన్నలు చెబుతున్నారు.

# ఘనంగా ఆర్.జి కుండ బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవం..ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ ::** ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ పరిధిలోని శాలివాహన నగర్ లో కొత్తగా నెలకొల్పిన ఆర్.జి కుండ బిర్యాని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బినగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. హొటల్ కు వచ్చే వినియోగదారులకు నామమాత్రపు రుసుముతో నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూసారాంభాగ్ మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి, మలక్ పెట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అజిత్ రెడ్డి, నిర్వాహకులు గణేష్, నాయకులు చైతన్యపురి డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కార్మిక శాఖ అధ్యక్షులు జలంధర్, సీనియర్ నాయకులు సాయి, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు నవీన్, గణేష్, నాగరాజు, మహేష్, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు తూట్లు...! వెంచర తవ్వకాలల్లో బాంబుపేలుళ్లు...!!

- బ్లాస్టింగ్లతో భయభ్రాంతులకు గురవుతున్న బాటసారులు..
- సుమారు ఆరు ఎకరాలలో రాతిబండలు, మట్టి తవ్వకాలు, తవ్వకాల్లో వస్తున్న రాళ్లు, మట్టి విక్రయాలు..
- ప్రభుత్వ ఖజానాకు గండి ఆ చోద్యం చూస్తున్న అధికారులు..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఆదివారం సెలవు దినం కావడంతో యతెచ్చాగా సెల్లార్ త్వకలు.. నాగోల్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వెళ్లే రహదారిపై నిత్యం వందలాది వెహికల్స్ ప్రయాణించే ప్రాంతం అది. హిందూ అరణ్యకు ఎదురుగా ఓ బడా రియల్ వ్యాపారి సుమారు ఆరు ఎకరాల్లో వెంచర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కానీ, వెంచర్లో సెల్లార్ కోసం పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టారు. అ ప్రదేశంలో పెద్దరాతి బండలు తేలడంతో బాంబ్ లు ఏర్పాటు చేసి బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నారు. దీంతో ఆ చుట్టు పక్కల కాలనీల ప్రజలు,రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా తవ్వకాల్లో బయటకివస్తున్న రాళ్లు, మట్టిని విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దఅంబర్ పెట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం పరిధిలోని ఓ వెంచర్లో ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ లకు పాల్పడుతూ, మైనింగ్ పర్మిషన్లు లేకుండా బండరాళ్లు, మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఇదంతా తెలిసినా కూడా అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గ్రహించి చర్యలు తీసుకోవాలసిందిగా కోరుతున్నారు.

**రోడ్డుపై వెళ్లే ప్రజలు బ్లాస్టింగ్లతో భయభ్రాంతులకు గురి...**

తట్టిఅన్నారం పరిధిలో నాగోల్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వైపు వెళ్లే మార్గంలో హిందూ అరణ్య ఎదురుగా కొన్ని రోజులుగా సెల్లార్ పనులు జరుగుతున్నాయి. ఈ సెల్లార్ పనుల్లో కనీస సేఫ్టీ మెజర్ మేంట్స్ పాటించకుండా బ్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. నిజానికి వర్షాకాలం సెల్లార్ పనులు జరుపకూడదని ప్రభుత్వ నిబంధన ఉన్న, పర్మిషన్, కంట్రోల్ బ్లాస్టింగ్ లేకుండా, విపరీతంగా రాత్రి, పగుళ్ల బ్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. దీంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులపై బండరాళ్లు పడుతున్నాయని వాపోతుననారు. ఇక్కడ కనుక్కుందామంటే ఓనర్ ఉండడు, పని వారు తమకేమీ తెలియదని చెబుతుంటారు. పని కాంట్రాక్టర్ ఎవరో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. దీంతో స్థానికులు తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి బ్లాస్టింగ్ కి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**సుమారు ఆరు ఎకరాల్లో వెంచర్..**

ఎంతో ప్రమాదకరంగా తవ్వకాలు చేపడుతున్న ఈ వెంచర్లో సుమారుగా 8 ఫీట్ల లోతులో గుంతలు తీస్తున్నారు. దీంతో వర్షకాలం ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదాలూ లేకపోలేదు. అదేవిధంగా వెంచర్ నుంచి వస్తున్న వాహనాలు సైతం ఎవ్వరైన తమను ఆరా తీస్తారేమోననే విధంగా రోడ్డుపై వేగంగా వెళ్లడం కూడా ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందనే చెప్పవచ్చు. వెంచర్ ఏమో కానీ, ఇక్కడ తమ ప్రాణాలు పోయేలా ఉన్నాయని. అధికారులు ఇటువైపు ఓ కన్నేయాలని ప్రజలు కోరుతున్నారు.

**పట్టించుకోని అధికారులు..**

పనులు జరుగుతున్నచోతుకు వెళ్లి ఆరా తీయగా.. తాము హెచ్ఎండీఏ నుంచి అనుమతులు పొందామని దబాయిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎస్ఓటి టీం, ట్రాఫిక్, మైనింగ్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు ఇటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. బండ రాళ్లు, మట్టిని విక్రయిస్తుండడంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుండగా, అధికారుల అలసత్వంతో ఇలా తవ్వకాలను పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో జరుగరాని ప్రమాదం ఏదైనా చోటుచేసుకుంటే నష్టం పెద్ద ఎత్తున జరుగుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని తట్టిఅన్నారం పరిధిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# చదువు తల్లికి ఆర్థిక సహాయం

- వైద్య కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు సత్కారం
- విద్యార్థినికి పదివేల ఆర్థిక సహాయం అందజేత
- టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి
- విద్య ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం
- పేదరికంతో విద్యకు దూరం కాకూడదు



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**సాయం కావాలని కోరిన వారికీ సాయం చేయడంలో టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి ఎప్పుడూ ముందుంటారు.విద్య, ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నవారికి దండెం రాంరెడ్డి చాలా మందికి సాయం చేసారు. తాజాగా చదువులో ఉతీర్ణులైన పేద విద్యార్థికి సాయం చేయడానికి ముందుకొచ్చారు. మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు.ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ గ్రామపంచాయితీ అనుబంధ గ్రామం ఏర్రగుంట కు చెందిన కత్తుల అండలు దేవదాసు దంపతుల కుమార్తె కత్తుల మేఘన కు మిడ్ ఎగ్జామ్ లో పదకొండువేల స్టేట్ ర్యాంక్ వచ్చింది, తద్వారా సిద్దిపేట జిల్లా ఆర్వీఎం కాలేజ్ లో ఉచిత ఎంబిబిఎస్ సీటు రావడం జరిగింది. అయితే వారిది నిరుపేద కుటుంబం కావడం వలన అమ్మాయి చదువుకు సహాయం కొరకు వారు టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి ని పెద్ద అంబర్ పేట్ లోని వారి నివాసానికి వెళ్లి కలవడం జరిగింది. వెంటనే స్పందించిన దండెం రాంరెడ్డి వారికి రూ.10,000/- ఆర్థిక సాయం అందజేసి, మునుముందు అమ్మాయి చదువుకు ఎటువంటి అవసరాలు ఉన్న అండదండగా ఉంటానని తెలపడం జరిగింది. అదేవిధంగా ర్యాంక్ సాధించిన మేఘన ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి ఎంపీటీసీ మంగ రవీందర్, సప్తగిరి, కత్తుల అండలు, మాజీ సేవాదళ్ చైర్మన్ రాంబాబు, ఉసిగారి మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరారం నుండి పాదయాత్రగా భైరాపూర్ విఠలేశ్వర స్వామి దర్శనం...



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ప్రతి ఏటా గ్రామ ప్రజలందరూ శ్రావణమాసం నెలను అనుసరిస్తూ ఉపవాసాలతో గ్రామం నుండి 60 మంది కలిసి భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ విఠలేశ్వర స్వామి ప్రవచనాలు పాటలు ఆలకిస్తూ పాదయాత్రగా వెళ్లారు అనంతరం పాదయాత్రగా వెళ్తున్న భక్తుల గౌరారం గ్రామ ఉప సర్పంచ్ సాయిలు ఎదురుగా వెళ్లి వారికి స్వాగతం పలికారు. సందర్భంగా భగవంతుని ఆశీస్సులు గ్రామం పచ్చగా ఉండాలని గ్రామ ప్రజలు చల్లగా ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఉపవాసంతో విఠలేశ్వర స్వామి దర్శనార్థం వెళ్తున్నటువంటి భక్తులకు పండ్లు వాటర్ బాటిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ శంకర్, గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్, ఉప సర్పంచ్ సాయిలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు, భజన మండలి భక్తులు అంజయ్య, విట్టల్, గొల్లవిటల్, శంకర్, నంద, లక్ష్మణ్ ,వీరయ్య, మరియు మహిళా భక్తులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 102వ రోజు ప్రగతి యాత్ర...

- ప్రగతి యాత్రలో పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపన చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్...
- హమీద్ బస్తి రాళ్ళకంచె లో రూ. 50లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు..
- హమీద్ బస్తి రాళ్ళకంచె లో నూతనంగా నిర్మించిన మజీద్ - ఏ- మెహ్రాజ్ భవనం ప్రారంభించారు...
- భగత్ సింగ్ నగర్ పోచమ్మ ఆలయం వద్ద రూ.18 లక్షలతో చేపట్టనున్న నూతన కమ్యూనిటీ హాలు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 102వ రోజు ప్రగతి యాత్రలో భాగంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని హమీద్ బస్తి రాళ్ళకంచె లో రూ. 50లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు,హమీద్ బస్తి రాళ్ళకంచె లో నూతనంగా నిర్మించిన మజీద్ - ఏ- మెహ్రాజ్ భవనం, భగత్ సింగ్ నగర్ పోచమ్మ ఆలయం వద్ద రూ.18 లక్షలతో చేపట్టనున్న నూతన కమ్యూనిటీ హాలు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనలు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి కాలనీ అభివృద్ధే తమ ధ్యేయం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు, మాజీ కౌన్సిలర్ బి రంగారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, యూసఫ్, వెంకట్ స్వామి, ప్రభాకర్, రవి, నవీన్ యాదవ్, శివ, ఖాసీం, జహంగీర్, జావీద్, విష్ణు, మజీద్ - ఏ- మెహ్రాజ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున బడంగ్పేట సంక్షేమ అభివృద్ధికి కృషి

**ఒకే రోజు అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన రికార్డు మంత్రి సొంతం**

**బడంగ్పేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**శుభ తెలంగాణ :**పెద్ద ఎత్తున బడంగ్పేట సంక్షేమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ఒకే రోజు సుమారు 60 కి పైగా కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు.ఒకే రోజు అత్యధిక కార్యక్రమాలతో సరికొత్త రికార్డ్ సృష్టిస్తున్నారు.కాలనీల్లో సమస్యలు తీర్చటానికి,మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి,వస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ఘన స్వాగతం పలుకుతున్న ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజలు.మంగళహారతులు పడుతున్న మహిళమణులు.

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 26, 24, 02, 03, 04, 05, 01, 22, 30 డివిజన్ లలో వారుసగా వివిధ అభివృద్ధి పనులకు మంత్రి మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.ఆయా డివిజన్లకు కోట్లాది రూపాయల నిధులు తెచ్చి వాటి రూపురేఖలు మార్చుతున్న మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న కార్పొరేటర్లు. ఒక ప్రత్యేక విజన్ తో నియోజకవర్గంపై ఉన్న పూర్తి అవగాహనతో మంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి లో మంత్రికి మరెవరూ సాటి రారని,నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల మనిషిగా నిలుస్తున్నారన్నారు. ఏ ఒక్క రంగం అని కాకుండా అన్ని రంగాల సమగ్రాభివృద్దే ద్యేయంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముందుకు వెళ్తూ ప్రజల ఆశీసులు పొందునటున్నారని ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు పేర్కొంటున్నారు.

నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలే తన బలం - బలగం అని నియోజకవర్గ సమగ్రాభివృద్ధి తన లక్ష్యం అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి కేటీఆర్ గార్ల సంపూర్ణ సహకారంతో గతంలో చేసిన వాగ్దానాలతో పాటు చేయకున్న వాటిని కూడా నెరవేర్చి ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. సంక్షేమం-అభివృద్దే నినాదాలుగా -విధానాలుగా రెండు కళ్ళ లాగా చూస్తూ మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాటానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.విద్య,వైద్యం,విద్యుత్,చెరువుల సుందరికరణ,నాలల అభివృద్ధి, దేవాలయాలు, దర్గాలు,చర్చిల అభివృద్ధి,రోడ్లు,లైట్లు, తాగునీరు, డ్రైనేజీలు,అర్బన్ పార్కులతో పాటు నియోజకవర్గములో అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాం అన్నారు.నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు ఇస్తూన్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొక సారి ఆశీర్వదించాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ బస్ షెల్టర్ కాలపరిమితి 5 రోజులేనా ?
## - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



నికందుకూరు శుభ తెలంగాణ :విశాఖపట్నం నగరంలో 40 లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన మోడ్రన్ బస్ షెల్టర్ ను నగరమేయర్ గొలగాని హరి వెంకటకుమారి 5 రోజుల క్రితం ప్రారంభిస్తే ఆదివారం కుప్పకూలిపోయిందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజావేదిక కూల్చడంతో మొదలుపెడితే ఆదివారం విశాఖపట్నం నగరంలో మోడ్రన్ బస్ షెల్టర్ కుప్పకూలి పడిపోవడం జరిగిందని , నిర్మాణాలు నాసిరకంగా ఉండటం వలన కూలిపోతున్నాయని , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబులు నింపడంకోసం అధికారుల పర్యవేక్షణ లోపించడం , ప్రభుత్వ అధికారులు కమిషన్లకు అలవాటు పడటంవలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మోషే మండపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక లేకుండా చేసే ప్రతిపని ఇదేవిధంగా ఉంటుందని , గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ నిర్మాణం చేపట్టిన ఇప్పటివరకు ఎటువంటి లోపం జరగలేదని మోషే గుర్తుచేశారు.

## విజ్ఞానంతోనే విశ్వ కళ్యాణం సాధ్యం

● శాస్త్రవేత్త ప్రవీణ్ సూర్య వంశీ పాటిల్




**(నారాయణఖేడ్, శుభ తెలంగాణ :** ప్రపంచం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే విజ్ఞానంతోనే సాధ్యపడుతుందని అందుకు శాస్త్రవేత్తలు నిరంతరం కృషి చేస్తారని రాబోవు శాస్త్రవేత్తలు విద్యార్థులేనని స్పేస్ ఆర్గనైసేషన్ ఎక్స్పర్ట్ జూనియర్ సైంటిస్ట్ ప్రవీణ్ సూర్య వంశీ పాటిల్ అన్నారు. ఆదివారం నాడు ర్యాకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు . ఈ సందర్భంగా వారు అంతరిక్ష పరిశోధనలు, విశ్వంలో మానవాళి అభివృద్ధి, విజ్ఞానంతో సాధించిన ప్రగతి, మంగళయాన్ , సౌర మండల అధ్యాయనం , భవిష్యత్తులో విజ్ఞాన ఆవశ్యకత తదితరు అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. చంద్రయాన్ 3 లో శాస్త్రవేత్తల కృషి పై ప్రజ్ఞాన్,విక్రం లాండర్ తదితర విశయాల పైన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సందేహాలను నివృత్తి చేశారు..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య మాట్లాడుతూ మన మారుమూల ప్రాంతం నుండి ఒక శాస్త్రవేత్తగా ప్రవీణ్ సూర్య వంశీ పాటిల్ ఉన్నత స్థితికి ఎదగడం, ఇస్రో సంస్థతో కలిసి నూతన విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి నిరంతరం కృషి చేయడం అభినందనీయం అన్నారు.. వీరిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. అదేవిధంగా మా పాఠశాలకు వచ్చి విద్యార్థులకు అవగాహన కలిగించినందుకు చంద్రశేఖర ఆచార్య ఆధ్వర్యంలో ప్రవీణ్ సూర్యవంశి పాటిల్ కు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు .

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోటరాజా రమేష్



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ మరియు గంగన్న పాలెం గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్ పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గంగన్న పాలెం గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంత వాసులు సుమారుగా 500 మందికి పైగా ఉచితంగా మెడికల్ సేవలను వినియోగించడం జరిగింది. వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తోటరాజ రమేష్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున గంగన పాలెం గ్రామ జనసేన పార్టీ నాయకులు మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజలకు సేవ చేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ మెడికల్ క్యాంపు ద్వారా ఉచితంగా కంటి చుక్కదాలు, గుండె, ఊపిరితిత్తులకు, కీళ్ల నొప్పులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడ%శీ% జరిగిందని తెలిపారు. చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, పట్టణంలోని వార్డులలో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్బాషా, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, సాంబ, స్టీల్ అంజి, సూర్య, కరీముల్లా, ప్రసాద్, పసుపులేటి సాయి, వెంకటేష్ చంద్రశేఖర్, వీర మహిళలు పెద్దింటి సుమలత, కోటేశ్వరమ్మ, ప్రసన్న గంగన్న పాలెం గ్రామ జనసేన పార్టీ నాయకులు హేమలేశ్వరరావు, సవరం సుబ్బయ్య, బల్లేపల్లి నాగరాజు, బాల నాగేశ్వరరావు, మహేష్, ఓబులాపురం నాగరాజు, వెంకటేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రశాంతంగా జీవించే పరిస్థితులు లేవు: ప్రత్తిపాటి



చింతలపూడిలో లోకేశ్ పాదయాత్రలో పాల్గొన్న ప్రత్తిపాటి

**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**సీఎం జగన్ పాలనలో ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు లేకుండాపోయాయని మాజీమంత్రి, తెదేపా జోన్-2 ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో సాగుతున్న యువగళం పాదయాత్రలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. 196వ రోజు నూజివీడు నియోజకవర్గం వలసపల్లి విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్రలో ప్రత్తిపాటి పాల్గొని లోకేశ్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని లోకేశ్‌తో కలిసి నడిచి అభిమానం చాటుకుంటున్నారని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో యువగళం పాదయాత్రకు ప్రజాభిమానం వెల్లువెత్తిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మహిళలు, రైతులు, యువత వెంట రాగా యువగళం పాదయాత్ర ఆద్యంతం ఉత్సాహంగా సాగుతోందని ప్రత్తిపాటి తెలిపారు. లోకేశ్ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ.. తెదేపా అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామంటూ భరోసా కల్పిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అధికారం కోసం రకరకాల హామీలు ఇచ్చిన జగన్ ఆ తర్వాత అందరినీ నట్టేట ముంచారని ప్రత్తిపాటి విమర్శించారు.

## జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజీ మథర్ తెరిస్సా పుట్టినరోజు సందర్భంగా 8వ కంటి ఉచిత వైద్యం ఏర్పాటు చేయడం జరిగింది



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట మండలం కట్టుబడివారి పాలెం గ్రామం లో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు పెంటేల బాలాజీ మథర్ తెరిస్సా పుట్టినరోజు సందర్భంగా 8వ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి సమస్యలు ఉన్న గ్రామ ప్రజలు 104 మంది పాల్గొని చెకప్ చేపించుకోవటం జరిగింది. వారికి మెడిసిన్స్ కంటి చుక్కల మందు ఉచితంగా ఇవ్వటం జరిగింది. 40 మందికి కళ్ళజోడులు, 15 మందికి చుక్కడాలు ఉచితంగా చేపిస్తున్నామని పెంటేల బాలాజీ తెలియచేసారు, దీని లో భాగం గా ఆ గ్రామ ప్రజలు కట్టుబడివారిపాలెం గ్రామంలో ఇలా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికీ సహాయం చేసినందుకు సంతోషం వ్యక్త పరిచి జనసేన పార్టీ తరుపున పవన్ కళ్యాణ్ గారిని ఆదర్శం గా తీసుకుని ప్రతి గ్రామంలో వందలమందికి సహాయం చేస్తునందుకు బాలాజి గారికి అభినందనలు తెలియచేసారు, అలాగే జనసేన పార్టీ అధికారం లోకి రావటం కోసం 2024 ఎలక్షన్ లో పవన్ కళ్యాణ్ గారికి అండ దండలు గా ఉంటామని అని తెలిపారు, ఇలాంటి మంచి సేవలు అందించినందుకు చిలకలూరిపేట మండల నాయకులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు అభినందించారు.

ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ నాయకులు పగడాల వెంకటేశ్వరావు అచ్చుకోల అరుణ్ . ఆముదల లీలా కిషోర్ ముద్ద యోబు గారు. నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చయ్య యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మల్ల కోటి యడ్లపాడు మండల కార్యదర్శి బొందలపాటి సుబ్బారావు పేట మండల నాయకులు తోటకూర అనిల్ కుమార్, చామకూరి సాంబ పాల్గొన్నారు

## డా.పూసపాటి బాలాజీ కి జాతీయ సేవారత్న అవార్డు అభినందించిన కందుకూరు శాసన సభ్యులు మహిదర్ రెడ్డి...!



**శుభ తెలంగాణ :** :చిలకలూరిపేట శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము మరియు జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ కి ఈ రోజు కందుకూరు లో జరిగిన అమ్మ వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అధ్వర్యంలో కందుజరిగిన జాతీయ సేవరత్న అవార్డ్ ఫంక్షన్ లో ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీదర్ రెడ్డి గారు పాల్గొని అవార్డ్ ను అందజేశారు,అనంతరం ఆయన జయ జయ సాయి ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాల్ని అభినందించి నారు, ఈ కార్యక్రమంలో అమ్మ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రమణ గారు మాట్లాడుతూ చిలకలూరిపేట లో బాలాజీ చేస్తున్న సేవలు మహోన్నతమైన వి అని తెలిపారు,అనంతరం పలువురు కందుకూరు పట్టణ ప్రముఖులు ఆయనను అభినందించారు

## వర్షాలు పడాలని కప్పతల్లి ఆటలు



**టేకులపల్లి శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలంలో సులా నగర్ గ్రామంలో జూన్ మొదటి వారంలో పడాల్సిన వర్షాలు పడకపోవడంతో "వర్షాలు కురవాలి వానదేవుడో పంటలు బాగా పండాలి వానదేవుడో" అంటూ పాటలు పాడుతూ కప్పతల్లి ఆటలు ఆడిన సంఘటన సులనగర్ గ్రామంలో చోటు చేసుకుంది. వర్షాలు కురవాలని పెద్ద మనుషులే కాదు చిన్నారులు సైతం మేమున్నామంటూ ముందుకొచ్చారు. చిన్నారులు అంతా కలిసి రోకలి పట్టుకుని వాడ వాడ తిరుగుతూ వర్షాలు కురవాలని కప్ప తల్లిపై నీళు ్ళ పోస్తూ వరుణ దేవుణ్ణి వేడుకున్నారు. వర్షాలు కురవాలని ఇల్లిల్లూ తిరుగుతూ కప్పతల్లి ఆట ఆడుతూ పాటలు పాడారు.. భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులపై బిందెలతో నీళ్ళు పోశారు. ఇందులో మరో చిత్రమేమిటంటే వీరంతా చిన్నారులు కావడం గమనార్హం సరిలాల్, హతిరం,సందీప్ తదుపరి పాల్గొన్నారు

## మేకపాటి నీ కలిసిన పి డి సి సి చైర్మన్



**కనిగిరి ఆగస్ట్27 శుభ తెలంగాణ** :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి గారిని వారి నివాసంలో పి డిసిసి చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ) మర్యాద పూర్వకంగా కలిశారు.కనిగిరి నుండి జిల్లా రైతు అధ్యక్షులు సూరసాని మోహన్ రెడ్డి, కోశాధికారి మండాది కృష్ణారెడ్డి,లాయర్ ఎ జీ పి సానికొమ్ము శ్రీనివాసులు రెడ్డి, సంగు వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com